# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 17 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 27 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు

## బెయిల్ నిరాకరణ

### పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాంపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చేటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావులకు ..మిగతా 2లో

# రాజీనామాల రాజకీయం



### రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్ రావు
### గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్
### సీఎం రాజీనామాతో రావాలని సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతు రుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే ..మిగతా 2లో

## లోక్ సభ ఎన్నికల్లో రెండో విడత పూర్తి



### మొత్తం 60 శాతం ఓటింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): దేశ వ్యాప్తంగా 18వ లోక్ సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ పూర్తయింది. ఈ విడతలో మొత్తం 60 శాతం ఓటింగ్ నమోదైనట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 లోక్ సభ నియోజకవర్గాల్లో ఏప్రిల్ 26 రెండో విడత పోలింగ్ జరిగింది. వీటిలో అత్యధికంగా త్రిపురలో భారీగా ఓటింగ్ శాతం నమోదైంది. ఇక్కడ 77.93 శాతం మంది ఓట్లు వేయగా.. మూడు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగిన ఛత్తీస్ గఢ్ లో 72.13 శాతం, మూడు సీట్లలో పోలింగ్ జరిగిన పశ్చిమ బెంగాల్ లో 71.84 శాతం మంది తమ ఓటు ..మిగతా 2లో

## హరీశ్‌కు రేవంత్ రెడ్డి కౌంటర్

మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీశ్‌రావుకు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన సోషల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హరీశ్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా?. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటుండు.. రాజీనామా లేఖ అలా ఉండదు.. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారు" అని ఎద్దేవా చేశారు. స్పీకర్ ఫార్మాట్ లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదు. హరీశ్ తెలివి ప్రదర్శిస్తున్నారు.. ఆయన తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారినట్టుంది.. హరీశ్..ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను కచ్చితంగా స్వీకరిస్తున్నాం.. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం.. నీ రాజీనామా రెడీగా పెట్టుకో" అంటూ రేవంత్ సవాల్ ..మిగతా 2లో



## చూస్తూ ఊరుకోం.. యుద్ధం చేస్తాం: కేసీఆర్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): పాలమూరు ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వమని బతిమాలినా ప్రధాని పట్టించుకోలేదని అందుకు బీజేపీకి ఓటు వేయాలా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లో శుక్రవారం(ఏప్రిల్26) జరిగిన బస్సు యాత్ర రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడారు. కేటంద్రం నల్ల చట్టాలు తెచ్చి రైతులను మోసం చేసిందని విమర్శించారు. 'కొత్త రాష్ట్రానికి ఒక్క నవోదయ పాఠశాల బీజేపీ ఇవ్వలేదు. మోటర్లకు ..మిగతా 2లో



# ఎండలు భగభగ..



### తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం పేర్కొంది. ఈనెల 28, 29, 30 అధికంగా వడగాల్పులు వీచే అవకాశంతో ఉందని తెలిపింది. దీంతో పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నేటి (శుక్రవారం) నుంచి వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల నే నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు వాతావరణ శాఖ అధికారులు. 11 నుంచి 4 మధ్య బయటకు రాకపోవడం మంచిదని సూచిస్తున్నారు. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్, ..మిగతా 2లో

## కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది

### ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుంది
### కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ఇటలీకి చెందిన సోనియా గాంధీని దేశ ప్రధాని చేయాలని చూశారన్నారు. మా పార్టీ సోనియా ప్రధాని కావడాన్ని అడ్డుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ మారిందని ఆయన విమర్శించారు. ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ అని, దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్.. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను దేశ ప్రజలు వదులుకున్నారన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలు ..మిగతా 2లో



## కాంగ్రెస్ పక్షపాతం
# బట్టబయలైంది
### ప్రధాని నరేంద్ర మోదీ



పాట్నా, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): భారతదేశంలో సార్వత్రిక ఎన్నికల రెండో దశ పోలింగ్ సాగుతోంది. ఈ తరుణంలో బీహార్‌లోని అరారియాలో జరిగిన బహిరంగ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకు కోసం భారతదేశంలోని హిందువుల పట్ల పక్షపాత వైఖరిని ప్రదర్శించిన తీరు ఈ రోజు బట్టబయలైందని మోదీ పేర్కొన్నారు. మతంతో సంబంధం లేకుండా మన దేశంలోని వనరులపై మొదటి హక్కు పేదలదేనని ప్రధాని స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) హక్కులను హరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో 2009 నాటి ఒక వీడియో షేర్ చేసింది. ఇందులో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్‌సభ ఎన్నికలకు ముందు మీడియాతో మాట్లాడటం చూడవచ్చు. దేశ వనరులను ముఖ్యంగా మైనారిటీలు, ముఖ్యంగా పేద ముస్లింలకు అందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. డాక్టర్ మన్మోహన్ సింగ్ చేసిన ప్రకటన కాంగ్రెస్ మునుపటి ప్రకటనలను స్పష్టం చేస్తాయి. ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వడం అనేది ఒక స్పష్టమైన విధానం అనే మా వాదనకు ఇది మద్దతు ఇస్తుంది. రిజర్వేషన్ల నుంచి వనరుల వరకు అన్నింటిలోనూ ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలనే కాంగ్రెస్ ఆలోచనకు ఇది మరో నిదర్శనం అని పేర్కొన్నారు.



వందశాతం వీవీ ప్యాట్ల లెక్కింపు

## కుదరదు

పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం

ఇవిఎంలను గుడ్డిగా వ్యతిరేకించరాదు

అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి

ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి

సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు

2

## మోడీలో ఓటమి భయం

### వేదికలపై ఏడ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు
### దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు
### కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం
### కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్



బిజాపూర్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని ..మిగతా 2లో

# రాజీనామాల రాజకీయం





**మొదటి పేజీ తరువాయి...**

హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



## హరీశ్‌కు రేవంత్ రెడ్డి కౌంటర్

**మొదటి పేజీ తరువాయి...**

విసిరారు. రాజీనామా పేరుతో మళ్లీ హరీశ్ జోకర్ అయ్యాడు:మంత్రి కోమటిరెడ్డిమరోసారి రాజీనామా లేఖ పేరుతో హరీశ్‌రావు డ్రామాలు చేస్తున్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. హరీశ్ బీఆర్ఎస్‌లో ఉద్యోగి మాత్రమే. ఆగస్టు 15లోపు 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పటికే 5 గ్యారెంటీలు అమలు చేశాం. హరీశ్‌రావుకు పర్సనాలిటీ పెరిగింది కానీ.. బుర్ర మాత్రం పెరగలేదు. నీ దగ్గరకు పని కోసం వస్తే మంత్రిగా ఒక్క పని చేయకలేకపోయావు. రాజీనామా పేరుతో మళ్లీ హరీశ్‌రావు జోకర్ అయ్యాడు. బీఆర్ఎస్ పార్టీనే మోసాల పార్టీ, అవినీతి పార్టీ" అంటూ మంత్రి కోమటిరెడ్డి దుయ్యబట్టారు. హరీశ్‌రావుది దొంగ రాజీనామా. మీరు దొంగ దీక్షలు చేసినట్లు ఇప్పుడు చేస్తే నడవదు.ఇవాళ మళ్లీ మోసం చేయానికి వచ్చిండు.. నువ్వు డ్రామాలు ఆడితే ప్రజలు పట్టించుకోరు.. నువ్వు కేసీఆర్ కింద గులాం గిరి చేయాలి తప్ప నిన్ను ఎవరు పట్టించుకోరు.. 20 ఎండ్ల కింద 76 వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దమ్ముంటే మెదక్‌లో డిపాజిట్ తెచ్చుకో.. బీఆర్ఎస్ పార్టీ జూన్ 4 నుంచి దుకాణం బంద్ అవుతుంది. కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేశారా?. తెలంగాణా వస్తే దళిత ముఖ్యమంత్రి చేస్తా.. లేకుంటే నా మెడ మీద తలకాయ ఉండదు అన్నాడు.. నువ్వు తీసుకోలేదు తలకాయ మమ్మల్ని తీయమంటావా? లేకుంటే దళితులను తీయమంటావా?" అంటూ కోమటిరెడ్డి ధ్వజమెత్తారు.



## వందశాతం వీవీ ప్యాట్ల లెక్కింపు కుదరదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి÷ చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

## చూస్తూ ఊరుకోం.. యుద్ధం చేస్తాం: కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి...**

మీటర్లు పెట్టాలని మోదీ చెప్పినా నేను అంగీకరించలేదు. బడేబాయ్..మోడీ..చోటా భాయ్ రేవంత్ రెడ్డికి ఓటు వేసినా వేస్ట్. రైతుల మోటార్లకు మీటర్లు కచ్చితంగా పెడతారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదు. తెచ్చిన తెలంగాణ కళ్లముందే నాశనం అయితుంటే చూసి ఊర్కోం. యుద్ధం చేస్తాం. బీజేపీ, కాంగ్రెస్ రెండు ఏకమై ప్రాంతీయపార్టీలను దెబ్బతీయాలని చూస్తున్నాయి.దేవుని పేరు చెప్పి ఒకరు..దేవుని మీద ఒట్టు పెట్టి ఒకరు ఓటు అడుగుతున్నారు. రాష్ట్రంలో రైతుబంధు,రైతుబీమా ఉంటుందో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందరం ఏకమై ప్రభుత్వం మెడలు వంచాలి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## ఎండలు భగభగ..

**మొదటి పేజీ తరువాయి...**

పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలో వడగాల్పులు వీచే అవకాశంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నేడు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాలో అక్కడక్కడ వాడగాల్పులు వీచే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈనెల 28, 29వ తేదీనా నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిలాల్లో అధికంగా వడగాల్పులు విచే అవకాశం ఉండడంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.



## లోక్ సభ ఎన్నికల్లో రెండో విడత పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

హక్కు వినియోగించుకున్నారు. మరోవైపు, మణిపూర్ లో 13 పోలింగ్ కేంద్రాల్లో ఏకంగా 76.06 శాతం నమోదైంది. అసోంలో కూడా సాయంత్ర 5 గంటలలోపు 70.66 శాతం పోలింగ్ నమోదైంది. ఇక మహారాష్ట్రలో కేవలం 53.51 శాతం మాత్రమే పోలింగ్ లో ప్రజలు పాల్గొన్నారు.

### రెండో విడత ఈ రాష్ట్రాల్లోనే

రెండో విడత పోలింగ్ లో భాగంగా కేరళలో 20 సీట్లు, కర్ణాటకలోని 14 స్థానాలు, రాజస్థాన్లో 13, మహారాష్ట్ర 8, ఉత్తర్ ప్రదేశ్ 8, మధ్యప్రదేశ్ 7, అసోంలో 5, బిహార్ 3, ఛత్తీస్ గఢ్ 3, వెస్ట్ బెంగాల్ 3, మణిపూర్, త్రిపుర, జమ్ము కశ్మీర్ లో ఒక్కో స్థానం చొప్పున రెండో విడతలో పోలింగ్ పూర్తయింది. మొత్తం ఏడు విడతల్లో దేశంలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత శుక్రవారం మొదటి విడత ఎన్నికలు జరగ్గా.. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 లోక్ సభ నియోజకవర్గాలో పోలింగ్ జరిగింది.మొదటి విడతలో దాదాపు 65.5 శాతం పోలింగ్ నమోదైంది. ఈ రెండో విడత పోలింగ్ లో ప్రముఖులైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, తేజస్వీ సూర్య, హేమ మాలిని, అరుణ్ గోవిల్, రాహుల్ గాంధీ, శశిథరూర్, డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్, హెచ్‌డీ కుమార స్వామి తదితరుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది.

## ఓటేసిన పలువురు ప్రముఖులు

### క్రికెటర్లు, నటులు, రాజకీయ నేతల ఓటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలరెండో దశ పోలింగ్ పూర్తయ్యింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా..పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. గతేడాది తీవ్రస్థాయి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అయిన మణిపూర్‌లోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద భారీగా బలగాలను మోహరించారు. కేరళలోని అలప్పుళ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న కేసీ వేణుగోపాల్ ఓటేశారు. మాజీ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే బెంగళూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ బెంగళూరులోని పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిల్చొని ఓటు వేశారు. ప్రజలంతా ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరువనంత పురం కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ లైన్‌లో నిల్చొని ఓటేశారు. మీరు నమ్మిన వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు పోలింగ్‌లో పాల్గొనాలని ఓటేసిన అనంతరం ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. భాజపా బెంగళూరు సౌత్ అభ్యర్థి తేజస్వీ సూర్య, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన సతీమణి సుధా మూర్తి, కేంద్రమంత్రి, బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభా కరంద్లాజె, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హర్ష వర్ధన్ శింగ్లా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కుటుంబం, పశ్చిమ్ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, కేంద్రమంత్రి, జోధ్‌పుర్ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్, భాజపా తిస్సూర్, పథనంథిట్ట అభ్యర్థులు సురేశ్ గోపి, అనిల్ ఆంటోనీ ఓటు వేశారు. 'చిరుత' బ్యూటీ నేహా శర్మ బిహార్‌లో, మలయాళీ నటుడు టొవినో థామస్ కేరళలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.



## మోడీలో ఓటమి భయం

**మొదటి పేజీ తరువాయి...**

హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోడీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. 'మోడీ మీ దృష్టిని మళ్లించే యత్నం చేస్తారు. కొన్ని సార్లు ఆయన చైనా, పాకిస్తాన్ గురించి మాట్లాడతారు, కొన్నిసార్లు మిమ్మల్ని కంచాలు కొట్టేలా చేస్తారు, మీ మొబైల్ ఫోన్‌లలో టార్చి లైట్ వెలిగించేలా చేస్తారు' అని ఆయన విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తొలి విడత తరువాత '400 మించి' సీట్లపై నుంచి ప్రధాని మోడీ దృష్టి మరలిందని కాంగ్రెస్ నాయకులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్య చేశారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

**మొదటి పేజీ తరువాయి...**

నాంపల్లి కోర్టులో ఇటీవలె బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ బెయిల్ పిటిషన్ పై 24న తేదీని కోర్టులో వాదనలు ముగిశాయి. కాగా, కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. అయితే ఈ కేసులో నిందితుల వాదనతో ఏకీభవించని కోర్టు.. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈకేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తారని పోలీసులు కోర్టులో వెల్లడించారు. సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయవద్దని పోలీసులు కోర్టును కోరారు. దీంతో ఇరువురి వాదనలు విన్న కోర్టు వారి బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.ప్రస్తుతం కేసు విచారణ కీలక దశలో ఉందని పోలీసులు కోర్టులో వెల్లడించారు. అయితే ఈ కేసులో ఏ4గా ఉన్న రాధాకిషన్ రావు కూడా బెయిల్ కోరుతో నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను న్యాయస్థానం ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసింది.

## కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది

**మొదటి పేజీ తరువాయి...**

ఈ దరిద్రాన్ని మళ్లీ దరికి చేరనివ్వరని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఉండవని పిచ్చి వాదనలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ బ్రిటిష్ సంప్రదాయాలను కొనసాగిస్తుందన్నారు కిషన్ రెడ్డి. దేశాన్ని విభజించు, పాలించు విధానాన్ని అవలంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ వాళ్లు ఇటలీ కోసం పుట్టారు.. ఇటలీ కోసమే చస్తారన్నారు. అంతేకాకుండా..'ముస్లీం రిజర్వేషన్స్ ను ఏ ప్రాతిపాదికనా తీసుకువచ్చారు.. రాజ్యాంగాన్ని అవమానపరిచి.. జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని నడిపించారు.. బీజేపీ రిజర్వేషన్స్ తొలగిస్తుందని చెబితే నమ్మే వారు దేశంలో లేరు.. తప్పుడు ప్రచారాలతో కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంది.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్స్ కు ఎవరు గండీ కొడుతున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి.. రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న.. బీసీ రిజర్వేషన్స్ పేరుతో అన్యాయం జరగుతుందా కాదా చెప్పాలి.. తెలంగాణలో రిజర్వేషన్స్ పేరుతో తప్పుడు మాటలు చెబుతున్నారు.. మదమెక్కి మాట్లాడుతున్నారా.? %+ఎవీజ% లో దాదాపు 50 సీట్లు బీసీలకు ఇవ్వాలి.. అందులో 30 ఇచ్చారు.. మిగతా ఎంఐఎం పార్టీ తొత్తులకు ఇచ్చారు.. దమ్ము ధైర్యం ఉంటే.. ముస్లీం రిజ్వరేషన్స్ రద్దు చెయ్యి రేవంత్.. బీసీ సీట్లలో ముస్లింలకు సీట్లు ఇస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారు.. మీకు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు ఉందా.. మీది ఇటలీ కాంగ్రెస్.. మాది పక్కా లోకల్ పార్టీ.. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే చూస్తూ కూర్చుంటాం అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని మతపరమైన శక్తులకు, విదేశీ శక్తులకు పెద్దపీఠ వేస్తారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర కూడా కాంగ్రెస్ మీద ఎక్కడ ఆశ లేదు.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పటిష్టం చేశాం.. అంబేద్కర్ ను బ్రతికి ఉన్నప్పుడు అవమానించారు.. చనిపోయాక కూడా అవమానించారు.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బీజేపీనే కారణం.. పీవీ నరసింహారావు శవాన్ని పార్టీ ఆఫీస్ దగ్గరికి రానివ్వకుండా చేశారు సోనియా.. దివంగత ప్రధానులు అందరికీ ఢిల్లీలో ఘాట్ లు ఉన్నాయి.. కానీ పీవీకి లేదు.. మీరు అవమానించిన పీవీకి మేము భారతరత్నతో గౌరవించాం.. మాది రిజ్వరేషన్స్ తీసే పార్టీ కాదు.. రిజర్వేషన్స్ కల్పించే పార్టీ.. నిజంగా ఛార్జ్ షీట్ తీయాలంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపైన ఛార్జ్ షీట్ తీయాలి.. ముస్లీం రిజర్వేషన్స్ బారాబర్ తీసేస్తాం.. మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధం



అని హై కోర్ట్ తీర్పు ఇచ్చింది.. హై కోర్ట్ చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు లేదు.. హై కోర్ట్ తీర్పుపైన సుప్రీం కోర్ట్ కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.. ప్యాంట్, టీ షర్ట్స్ వేసుకున్నంత మాత్రాన రాహుల్ గాంధీకి ఫాలోయింగ్ పెరగదు.. రాహుల్ గాంధీ పైన ట్రోల్స్ ను యువకులు ఎంజాయ్ చేస్తారు..' అని కిషన్ రెడ్డి తెలిపారు.

# భారతదేశాన్ని పాలించే సత్తా ప్రధాన నరేంద్ర మోడీకే ఉంది

## మల్కాజి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్...

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): గత 3 రోజులుగా రంగారెడ్డి , మల్కాజ్ గిరి కోర్టు, కూకట్ పల్లి కోర్టులలో అడ్వకేట్లను ఈటల రాజేంద్ర సమావేశమై చర్చించారు. చర్చలో భాగంగా సమాజంలో మంచి, చెడులు తెలిసిన ఆ లాయర్లు ఒకటే మాట ప్రధాని మోదీకి మాత్రమే భారత దేశాన్ని పాలించే సత్తా ఉందని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు, దేశ రక్షణ, దేశ ప్రజల ఆత్మగౌరవం, దేశ ఆర్థికాభివృద్ధిని ఏక కాలంలో కాపాడగలిగే శక్తి ప్రధాని మోదీకి మాత్రమే ఉందన్నారు. భారత మాత ముద్దు బిడ్డ అయిన నరేంద్రమోదీని గెలిపించాలని తామందరూ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ సారి తప్పకుండా భారతీయ జనతా పార్టీకే ఓటు వేస్తామంటున్నారు. గత 23 సంవత్సరాలుగా నేను ఈ పార్లమెంటు నియోజక వర్గానికి సుపరిచితుడిని, బీఆర్ఎస్ పార్టీ మద్యాన్ని నమ్ముకున్నట్లే, కాంగ్రెస్ పార్టీ కూడా మద్యాన్ని, డబ్బుని నమ్ముకునే ఎన్నికలలో ముందుకు వెళుతోంది. అమలు చేయలేని అబద్ధపు హామీలను రేవంత్ రెడ్డి ఎన్నో ఇచ్చేస్తున్నారు. ప్రజలను మోసం చేయబోతున్నారని ప్రజలు తెలుసుకున్నారు. అందుకే ప్రజలు అబ్‌కీ బార్ చార్‌సౌ పార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో నన్ను నిండుమనస్సుతో ఆశీర్వదిస్తామని ప్రజలందరూ హామీ ఇస్తున్నారని అన్నారు.



కూకట్ పల్లి కోర్ట్ కాంప్లెక్స్ లో అడ్వకేట్లను కలిసిన ఈటల రాజేందర్...

**ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న ఈటల రాజేందర్...**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ లోనీ ఇంద్రానగర్, శ్రీ శ్రీ నగర్ కాలనీలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈటల రాజేందర్ పూజలు నిర్వహించి డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలికి, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ స్థానికుల నుండి అపూర్వస్పందన లభించింది అని అన్నారు. ఈసారి దేశంకోసం, మోదీకోసం బీజేపీకి ఓటువేస్తామని అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కిషన్‌గూడలో నూతన ఆలయాల నిర్మాణానికి రెండు పురాతన ఆలయాల పునర్ నిర్మాణానికి శంకుస్థాపన





శంషాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులోని పురాతనమైన పోచమ్మ దేవాలయం తోపాటు హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి. నూతన రామాలయం తోపాటు పార్వతీదేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. 11వ వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొండుపల్లి .కిషన్ గూడ. ఊట్ పల్లి గ్రామాలకు చెందిన ప్రముఖులందరూ పాల్గొన్నారు. గ్రామంలోని పురాతనమైన పోచమ్మ దేవాలయం తో పాటు హనుమాన్ దేవాలయాన్ని పునర్ నిర్మించాలని గ్రామస్తులు అందరూ ఎంతో కాలం నుంచి అనుకుంటున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. దీంతోపాటు గ్రామస్తులందరి కోరిక మేరకు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామస్తులు అందరి సహకారంతో త్వరలోనే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.




# ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**కార్యకర్తలంతా విభేదాలను విడిచిపెట్టి ఏకతాటిపై ఉండాలి...**

**మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి....**

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని ఇంటి సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులోను ఉపేక్షించభోదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టు పెట్టొద్దు అన్నారు. ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో పట్నం సునీత ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలన్నారు. ఎంపీ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. డివిజన్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోవాలని, విభేదాలను విడిచిపెట్టాలని సూచించారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందర్నీ కలుపు కొని వెళ్లాలన్నారు. ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు. పార్టీ గెలుపు మనందరి పైన ఉందన్నారు ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




కాటేదాన్ లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# మోదీ సాహసోపేత నిర్ణయాలతోనే పేదలకు మేలు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం): గత పదేళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారని..ఆయన అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లో చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన సోదరి గౌతమిరెడ్డితో కలసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మోదీని మరోసారి ప్రధాని చేసే దిశగా ఓటర్లు తీర్పునివ్వాలని అభ్యర్థించారు. ప్రతి ఓటరు ను కలుస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిన మోసాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...దేశంలో మోదీ ప్రభుత్వం పదేళ్లు సుపరిపాలన అందించిందన్నారు.దేశంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మోదీ కృషి చేశారని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని అన్ని వర్గాలకు మేలు చేశారని అన్నారు. గత పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం భాజపా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.. మూడోసారి మోదీ ప్రధానమంత్రి అవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. బీజేపీ ప్రభుత్వం పాలనలోనే ప్రజలకు సుభిక్ష పాలన సాధ్యమన్నారు. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జోగి రవి,సూరెడ్డి వినయ్ రెడ్డి,సంతోష్ గౌడ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆడికె జనార్ధన్, బాబు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# టిఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయానికి కృషి చేయాలి

**కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ప్రకాష్ గౌడ్**

శంషాబాద్,ఏప్రిల్ 26( ప్రభాత ఉదయం) పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. శనివారం శంషాబాద్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్ర రెడ్డి అధ్యక్షతన మండలంలోని మల్కారం. నానాజీపూర్ . సుల్తాన్ పల్లి కాచారం గ్రామాల పార్టీ బూతు స్థాయి నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నదని ఆయన సూచించారు. ప్రతి నాయకుడు కార్యకర్త ఓటర్ దగ్గరికి వెళ్లి గత పది సంవత్సరాలలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కెసిఆర్ నాయకత్వంలోని రాష్ట్రం అభివృద్ధి చెందిందని ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఆయన ఎంతో సహకరించాలని ప్రకాష్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్. మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి. మండల టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు నందిగామ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలో మే డే వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న వనంపల్లి జైపాల్ రెడ్డి

# 138వ మే డేను విజయవంతం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

బుద్వేల్, ఏప్రిల్26(ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో 138వ మే డే ను విజయవంతం చేయాలని ఏ ఐ టీ యూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కోరారు. రాజేంద్రనగర్ మండల ఎఐటియుసి ఉపాధ్యక్షులు ఎ. రాజు ఆధ్వర్యంలో ఉడమ్ గడ్డ చౌరస్తాలో మే డేకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వనంపల్లి జైపాల్ రెడ్డి పాల్గొని కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ , ,ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని అన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి కార్మిక హక్కులు కాపాడాలంటే పెట్టుబడుదారుల పాలనను అంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. బీజేపీ ని ఓడిద్దాం దేశాన్ని , రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరణకై కార్మికులను ప్రజలను రక్షించుకుందాం అని పిలుపునివ్వడం జరిగింది. దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై, రైతులపై దాడి చేయడం మొదలుపెట్టాడని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తూ నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశాడని అన్నారు. మూడు నల్ల చట్టాలు తెచ్చి అటు రైతులకు అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేవుడి అక్షింతలు ఇంటింటికి పంపించడం జరిగింది. అదే నరేంద్ర మోడీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని గతంలో సుప్రీంకోర్టు చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పుని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయడం వల్ల కంపెనీలలో కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా పెట్టుబడిదారులకు, యజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను అనుకూలంగా అమలు చేస్తున్నారన్నారు. ఉద్యోగ భద్రత, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, బోనస్ ఇతరత్రా కార్మికులకు సంబంధించిన అన్ని హక్కులను కోల్పోవలసి వస్తుందని గుర్తుచేశారు. ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానము అమల్లోకి వస్తుందని, దీని ద్వారా కార్మికులు బానిసలుగా మారే ప్రమాదం ఉందని వాపోయారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత నిత్యవసరాల వస్తువుల ధరలు 100 శాతం పెరిగాయని , సామాన్య, మధ్య తరగతి ప్రజల యొక్క కొనుగోలు శక్తి రోజురోజుకు తగ్గిపోతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం మోడీ వచ్చిన తర్వాత నాలుగు శాతం పెరిగిందని ఆరోపించారు. అందుకే రైతులు కర్షకులు , కార్మికులు, పేద ప్రజలు వచ్చే ఎన్నికలలో ఓటు ద్వారా మోడీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి వై సాయిలు, శీను, నరసింహులు, అశోక్, మురళి, శంకరమ్మ, శ్యామలమ్మ, అండాలు, పోచమ్మ ,లక్ష్మీ , మరియు కార్మికులు పాల్గొన్నారు.



# ప్రచారంలో పట్నం సునీత మహేందర్ రెడ్డికి మహిళల నుండి అనూహ్య స్పందన

**ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్న ప్రజలు...**

**సానుకూలంగా స్వీకరించిన మల్కాజ్ గిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి...**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళా అభ్యర్థి కావడంతో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. ప్రజలతో మమేకం కావాలన్న ఉద్దేశంతో టీ సెంటర్ వద్ద టీ కాసి తాగడం విశేషం. గతంలో మరప్పుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల నుండి అనూహ్య స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెలివేరుస్తోంది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఆమెతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పరిష్కరించారని ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తోము వేణు, జస్వంత్ రావు,( దేశాలు) ప్రవీణ్ కుమార్ 114 డివిజన్ అధ్యక్షులు. బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ ,పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర ,రాజేష్ గౌడ్, శ్నలినీకాంత్, భీమ్రావు, మారుతి, వాణి ,సుజాత, నిర్మల ,వెంకటేశ్వరరావు, నాయకురాలు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకుల పాల్గొన్నారు.



# చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి, బి.కృష్ణ ముదిరాజ్, పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో శుక్రవారం పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, భాస్కర్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, పి.రాజబాబు, మహీందర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, చారి, రాజు యాదవ్, వెంకటేశ్వరరావు, అంథోనీ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ప్రసాద్, కాపా శ్రీనివాస్, మహేష్, మీసాల జనయ్య, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, ప్రకాష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, శ్యామల, సూర్యకుమారి, పర్వీన్, యస్మిద్, మహముదా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ సామాజిక సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు అనగోనే భాస్కర్ గౌడ్**



శంషాబాద్, ఏప్రిల్ 26( ప్రభాత ఉదయం). చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఓబీసీ సామాజిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఓబీసీ సెల్ అధ్యక్షుడు అనగోని భాస్కర్ గౌడ్ కోరారు . శనివారం చేవెళ్ల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మొయినాబాద్ మండలంలో జరిగే సమ్మేళనానికి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేయడం కోసం కార్యకర్తలు అందరూ ముందుకు రావాలని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని సూచించారు. మోడీ గా ప్రధానమంత్రి ఉంటేనే దేశానికి రక్షణ ఉంటుందని. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే హిందువుల ఆస్తులను లాక్కొని ముస్లింలకు పంపిణీ చేస్తారని భాస్కర్ గౌడ్ అన్నారు. నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమ్మేళనాన్ని విజయవంతం చేయడంతో పాటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని భాస్కర్ గౌడ్ సూచించారు

# ఉప్పర్పల్లి కోర్టు బయట డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ యువకులు

**డ్రైవింగ్ చేస్తూ పట్టు బడ్డ మైనర్‌లు వారి తల్లిదండ్రులు**



కోర్టు బయట కేసుల్లో ఉన్నవారు... వారి కుటుంబ సభ్యులు

రాజేంద్రనగర్, ఎప్రిల్26(ప్రభాత ఉదయం): డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్న 500 మందిని రాజేంద్రనగర్ కోర్టులో శుక్రవారం హాజరు పరిచిన రాజేంద్రనగర్, శంషాబాద్, నార్సింగ్, రాయదుర్గం పోలీసులు. దీంతో రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి వద్ద గల రాజేంద్రనగర్ కోర్టుకు చేరుకున్న కేసులు ఉన్న వారు వారి కుటుంబ సభ్యులు. 150 మంది కి ఫైన్ లు వేసిన జడ్జి. మిగతావారిని శనివారం రమ్మని ఆదేశాలు జారీచేసిన న్యాయమూర్తి. దీంతో కొంత సమయం కోర్టు బయట కేసుల్లో ఉన్న వారు వారి తల్లిదండ్రుల గుంపుగా చేరి నిరసనకు దిగగా పోలీసులు వారిని పంపించి వేశారు.

# నన్ను చంపేందుకు కుట్ర: జేడీ లక్ష్మీనారాయణ



విశాఖపట్నం, ఏప్రిల్ 26( ప్రభాత ఉదయం). జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ సంచలన ఆరోపణలు చేశారు. తనను అంతమొందించేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతోందన్నారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని విశాఖ సీపీని కలిసి ఫిర్యాదు చేశారు.

# టీ20 చరిత్రలోనే అత్యధిక లక్ష్య ఛేదన

## పంజాబ్ బ్యాటర్లు బెయిర్‌స్టో, శశాంక్ సింగ్‌ల విధ్వంసం

## అత్యధిక సిక్స్‌లు నమోదైన మ్యాచ్‌గా మరో ప్రపంచ రికార్డు

**కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత విజయం సాధించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ విధించిన 262 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. జానీ బెయిర్‌స్టో శతకంతో అదరగొట్టగా.. శశాంక్ సింగ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఫలితంగా టీ20 చరిత్రలోనే అత్యధిక లక్ష్య ఛేదన చేసిన జట్టుగా పంజాబ్ కింగ్స్ నిలిచింది. అత్యధిక సిక్స్‌లు (పంజాబ్ 24, కేకేఆర్ 18) నమోదైన మ్యాచ్‌గానూ ఇది నిలిచింది.**





ఈడెన్ గార్డెన్స్ సిక్సర్ల వర్షంతో తడిసిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత విజయం సాధించింది. జానీ బెయిర్‌స్టో పవర్‌ఫుల్ సెంచరీతో భారీ స్కోరును అలవోకగా ఛేదించింది. బౌండరీలతో విరుచుకుపడ్డ బెయిర్‌స్టో కేవలం 48 బంతుల్లో 108 పరుగులు (9 సిక్స్‌లు, 8 ఫోర్లు) చేసి నాటౌట్‌గా నిలిచాడు. అగ్నికి ఆజ్యం తోడైనట్లు చివర్లో శశాంక్ సింగ్ చెలరేగి ఆడాడు. దీంతో కేకేఆర్ విధించిన 262 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ కేవలం 2 వికెట్లు కోల్పోయి 8 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. టీ20 క్రికెట్ చరిత్రలోనే భారీ రన్ ఛేజ్ రికార్డు నమోదు చేసింది. 24 సిక్సర్లలో సిక్సర్ల ప్రపంచ రికార్డు నెలకొల్పింది పంజాబ్ కింగ్స్. కేకేఆర్ బ్యాటర్లు 18 సిక్స్‌లు బాదడంతో అత్యధిక సిక్సర్లు నమోదైన మ్యాచ్‌గా ఈ మ్యాచ్ నిలిచింది. కోల్‌కతా నైట్ రైడర్స్ విధించిన 262 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు ఆది నుంచే ఆకాశమే హద్దుగా చెలరేగారు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (54 పరుగులు, 20 బంతుల్లో, 4 ఫోర్లు, 5 సిక్స్‌లు)తో కలిసి జానీ బెయిర్‌స్టో గట్టి పునాది వేశాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ రనౌట్‌గా వెనుదిరిగిన తర్వాత క్రీజులోకి వచ్చిన రోస్కో 26 పరుగులు (16 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్స్‌లు) చేశాడు. ఆ తర్వాత వచ్చిన శశాంక్ సింగ్ (68 పరుగులు, 28 బంతుల్లో, 2 ఫోర్లు, 8 సిక్స్‌లు) సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. బెయిర్‌స్టోతో కలిసి లాంఛనం పూర్తి చేశాడు. దీంతో 18.4 ఓవర్లలోనే పంజాబ్ లక్ష్యం ఛేదించింది. పంజాబ్ కింగ్స్ బ్యాటర్ల దాటికి కేకేఆర్ బౌలర్లందరూ తేలిపోయారు. సునీల్ నరైన్ మాత్రమే కాస్త ప్రభావం చూపగలిగాడు. 4 ఓవర్లు వేసి 24 పరుగులు ఇచ్చిన నరైన్ 1 వికెట్ పడగొట్టాడు.

### విరుచుకుపడ్డ కేకేఆర్ ఓపెనర్లు

పంజాబ్ కింగ్స్ రెగ్యులర్ సారథి శిఖర్ ధావన్ గైర్హాజరీతో కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన సామ్ కరన్.. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు వచ్చిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు ఆది నుంచే విరుచుకుపడ్డారు. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (75 పరుగులు, 37 బంతుల్లో, 6 సిక్స్‌లు, 6 ఫోర్లు), సునీల్ నరైన్ (71 పరుగులు, 32 బంతుల్లో, 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఇద్దరూ హాఫ్ సెంచరీలు సాధించడంతో 10.2 ఓవర్లలోనే కేకేఆర్ 138 పరుగులు చేసింది.

ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఆండ్రూ రస్సెల్ 24 పరుగులు (12 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) చేశాడు. అనంతరం వెంకటేష్ అయ్యర్ (39 పరుగులు, 23 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), శ్రేయస్ అయ్యర్ (28 పరుగులు, 10 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడటంతో కేకేఆర్ భారీ స్కోరు చేసింది.

చివర్లో రింకూ సింగ్ 5, రమణ్‌దీప్ సింగ్ 6 (నాటౌట్) పరుగులు చేశారు. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి కేకేఆర్ 261 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 2 వికెట్లు పడగొట్టగా.. సామ్ కరన్ 1, హర్షల్ పటేల్ 1, రాహుల్ చాహర్ 1 వికెట్ తీశారు.



# బెయిర్ స్టో విధ్వంసకర సెంచరీ

## కేవలం 45 బంతుల్లోనే..

ఐపీఎల్-2024లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ స్టార్ ఓపెనర్ జానీ బెయిర్ స్టో విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. 262 పరుగుల భారీ లక్ష్య చేధనలో బెయిర్ స్టో.. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేకేఆర్ బౌలర్లను ఊచకోత కోశాడు. ఈ క్రమంలో బెయిర్ స్టో.. కేవలం 45 బంతుల్లోనే తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఫాస్టెస్ సెంచరీ చేసి బెయిర్ స్టోకు ఇది రెండో ఐపీఎల్ సెంచరీ కావడం గమనార్హం. ఇక ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో 48 బంతులు ఎదుర్కొన్న బెయిర్ స్టో.. 8 ఫోర్లు, 9 సిక్స్‌లతో 108 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కాగా అతడి విధ్వంసకర ఇన్నింగ్స్ ఫలితంగా పంజాబ్ 262 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 18.4 ఓవర్లలో చేధించింది. దీంతో టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేసిన జట్టుగా పంజాబ్ నిలిచింది. పంజాబ్ బ్యాటర్లలో బెయిర్‌స్టోతో పాటు శశాంక్ సింగ్ (28 బంతుల్లోనే 2 ఫోర్లు, 8 సిక్స్‌లతో 68 పరుగులు), ప్రభుసిమ్రాన్ సింగ్(54) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు.



# పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు

## సమంత క్రేజీ నిర్ణయం

స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# సారధిలో డాల్బీ మిక్సింగ్ స్టూడియో

హైదరాబాద్ కీర్తిలో మరో అద్భుతం చోటుచేసుకోబోతోంది. విజువల్ రంగంలో ఓ వండర్ ఆవిష్కృతం కాబోతున్నది. హైదరాబాద్‌లోని శ్రీ సారథి స్టూడియోలో సాంకేతికంగా సరికొత్త హంగులతో ఏర్పాటు చేసిన డాల్బీ మిక్సింగ్ స్టూడియో ప్రారంభమైంది. ప్రస్తుతానికి ఈ స్టూడియోను ప్రభాస్ కల్కి సినిమా కోసం ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమానికి కీరవాణి, నిర్మాతలు కె.ఎల్ నారాయణ, దామోదర ప్రసాద్ , కె.ఎస్ రామారావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించారు.



# ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్

కొంతకాలంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మాలీవుడ్ సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయని తెలిసిందే. తాజాగా పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ నటించిన తాజా చిత్రం ఆవేశం మరోసారి వార్తల్లో నిలిచింది. యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ విడుదలైన తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా నిలిచింది. మరోవైపు కేరళ బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల గ్రాస్ సాధించి అరుదైన మైల్‌స్టోన్‌కు చేరుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఆవేశం రికార్డుల్లోకెక్కింది. మొత్తానికి ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో మాలీవుడ్ నుంచి ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, సినిమాలు 100 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చాయని తెలిసిందే. తాజాగా ఆవేశం కూడా ఈ జాబితాలో చేరిపోయింది.

# శివభక్తురాలిగా తమన్నా

సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.